అమ్మవారి పందిరి రాటకు శ్రీకారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 30నుండి జరుగుతున్న నేపథ్యంలో మూడు లాంతర్ల దరి చదురుగుడివద్ద ఉదయం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పందిరిరాట కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పూజలు నిర్వహించి పందిరిరాటతో వేసి ఉత్సవాలు కు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, మాజీ ఎంఎల్ సి గాదె శ్రీనివాసులు నాయుడువేద పండితులు, అవనాపువిజయ్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వనంగుడి వద్ద కూడా పందిరిరాట వేసారు. అంతకుముందు చదురుగుడిలో అర్చకులు పూజలు నిర్వహించి దీక్షా మాలలు భక్తులకు ఇఓ ప్రసాదరావు ద్వారా అందజేశారు. అమ్మవారి ఉత్సవ విశేషాలు ఇఓ భక్తులకు తెలిపారు.ఆలయం ప్రాంగణంలో గల భవనం లో మండలదీక్షాశిబిరంలో అమ్మవారి కి పూజలు నిర్వహించారు.భక్తులు జైపైడిమాంబ జయనాదాలుచేసారు.

సమస్యల పరిష్కారానికి గ్రామ సందర్శన

మండల ప్రత్యేక అధికారి: జమదగ్ని

విశాలాంధ్ర-డెంకాడ: సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని మండల ప్రత్యేక అధికారి జమదగ్ని చెప్పారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని శుక్రవారం సింగవరం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిక జమదగ్ని పాల్గొని గ్రామంలో ఉన్న సచివాలయ రైతు భరోసా కేంద్రం వెల్నెస్ సెంటర్ ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని వెళ్లి పరిశీలించి ఆయా శాఖల సిబ్బంది పనితీరును క్రుణంగా పరిశీలించారు ఈ సందర్భంగా సింగవరం గ్రామ ఎస్సీ కాలనీకి ఇంటింటి కొళాయిలు లేవని వార్డు మెంబరు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలను ప్రత్యేక అధికారి జమదగ్ని ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి ఎంపీడీవో డిడి స్వరూపారని ఎపి ఎం విజయలక్ష్మి వ్యవసాయ అధికారి పి నిర్మల గ్రామ కార్యదర్శి వివిధ శాఖల అధికారులు ఎంపీపీ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు జనసేన నాయకులు కంది సూర్యనారాయణ వైసీపీ నాయకులు పిట్ట అప్పారావు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కరరావు తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరిమితికి మించి మద్యం బాటిళ్లను విక్రయించవద్దు...

విశాలాంధ్ర-తెర్లాం: ఈ నెల 19న విశాలాంధ్ర దినపత్రికలో మండలం లో బెల్ట్‌షాపులను తొలగించాలనే శీర్షికన ప్రచురితమైన వార్తలోని అంశాలకు జిల్లా మద్యనిషేధ ఆబ్కారీ శాఖాధికారి స్పందించారు. తెర్లాం మండలంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్, బొబ్బిలి, ఇప్పటివరకు సదరు మండలం బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇప్పటివరకు 14, బెల్టు కేసులు 14 మంది ముద్దాయిలను, 202 మద్యం బాటిళ్లను 2024 జనవరి 1 నుండి పట్టుకున్నట్టు తెలిపారు. షాపు సేల్స్‌మాన్, సూపర్వైజర్లకు పరిమితికి మించి మద్యం బాటిల్ లను అమ్మవద్దు అని బెల్ట్ షాపులను ప్రోత్సహించవద్దు అని ఆదేశాలు జారీచేసినట్టు విలేకర్లతో తెలిపారు.

ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం : కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనలో ఏపీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన వుందన్నారు. 164 సీట్లతో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి 100 రోజుల్లో ఎన్నో హామీలు అమలు చేసిందన్నారు. ఈ వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం మళ్లీ ఓ నమ్మకాన్ని కలిగించిందన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. ల్యాండ్ టైటిల్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు, ఉచిత ఇసుక పాలసీ..ఇలా 100 రోజుల్లో ఎన్నో రకాల ఘనతలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం సాధించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

సమస్యలు పరిష్కరించండి : రేషన్ డీలర్స్ వినతి

విశాలాంధ్ర-విజయనగరం : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కు జిల్లా రేషన్ డీలర్స్ కమిటీ అధ్యక్షుడు చొక్కాపు రామారావు తదితరులు శుక్రవారం వినతిపత్రం అందజేసారు. వినతిపత్రం లో పలు సమస్యలను జెసి దృష్టి కి తీసుకు వెళ్లారు. రేషన్ షాపుల సంఖ్య పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన .జీవో నంబర్ 10/24 అమలు పరచాలని కోరారు.జీవో నంబర్ 35/2007 ప్రకారం డీలర్స్ వయబులిటీ ని దృష్టిలో పెట్టుకొని అప్పుడు ఉన్న షాప్ నిర్వహణ ఖర్చులు కు అనుగుణంగా ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతం లో 450 బి పి ఎల్ కార్డులు మరియు 50 ఏ పి ఎల్ కార్డులు మొత్తం 500 కార్డులు ఉండే విధంగా,తాలూకా హెడ్ క్వాటర్స్ మున్సిపాలిటీ లలో 550 బీపీఎల్ 250 ఏ పి ఎల్ కార్డులు ఉండేలా, కార్పొరేషన్ లలో 650 బీపీఎల్ కార్డ్స్, 400 ఏ పి ఎల్ కార్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సుప్రీం కోర్ట్ ఉత్తర్వులు మేరకు కార్మిక వేతన చట్టం ప్రకారం ఒక కుటుంబం జీవించటానికి కనీసం గ్రామీణ ప్రాంతంలో 18500 రు పట్టణ ప్రాంతం లో 24500 రు అవసరం అని ఉన్న ఆదేశాలు ను పరిగణలోకి తీసుకొనిరేషన్ డీలర్స్ కుటుంబ జీవనానికి సరిపడు ఆదాయం కల్పించాలని కోరుతూ పలు డిమాండ్లను జెసి దృష్టికి తీసుకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, కార్యదర్శి ముత్యాలనాయుడు, ఉప కార్యదర్శి గౌరీ శంకర్. తదితరులు పాల్గొన్నారు..

గద్దెను పరామర్శించిన నాగార్జున...

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మాజీవి గద్దె బాబురావు ను చీపురుపల్లి పార్లమెంటరీ నియోజక వర్గం ఇంచార్జ్ కిమిడి నాగార్జున శుక్రవారం నాడు పరామర్శించారు. గద్దె బాబురావు ఇటీవల కంటికి సంబంధించిన సస్త్ర చికిత్సలు చేయించుకుని ఆయన స్వగృహంలో విశ్రాంతిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న కిమిడి నాగార్జున గద్దె బాబురావును పరామర్శించి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గద్దె అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం అలజంగి సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన భార్య,భర్తలను ఎమ్మెల్యే బేబినాయన కారులో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని అంట్యాకులవీధికి చెందిన లోకురెడ్డి వెంకటరమణమూర్తి, లక్ష్మి సదరం కోసం రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తిరిగి బొబ్బిలి వస్తుండగా అలజంగి సమీపంలో గోతులలో ఒక లారీ దిగడంతో లారీ పక్కకు ఒరిగింది. లారీ తమపై పడిపోతాదేమోనని భయంతో మోటారు సైకిల్ కు సడన్ బ్రేక్ వేయడంతో రోడ్డుపై ఇద్దరు పడిపోయి గాయపడ్డారు. తెర్లాం మండలం ఉద్దవోలు పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే బేబినాయన కారులో వస్తుండగా రోడ్డుపై పడిపోయిన ఇద్దరిని చూసి వెంటనే తన కారులో ఇద్దరిని ఎక్కించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. గాయపడిన ఇద్దరికి వైద్యం అందించాలని బేబినాయన సూపరింటెండెంట్ గేదెల శశిభూషణరావును ఆదేశించడంతో ఇద్దరికి వైద్యం చేశారు. ఇద్దరు స్వల్పంగా గాయపడినట్లు వైద్యులు శశిభూషణరావు చెప్పారు.

ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే....

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- కెంగువలో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-గజపతినగరం: ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే.... అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలను అమలు చేసి ప్రజల సంక్షేమానికి పాటుపడింది. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ బాట పట్టించింది. రైతులకు ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లను చెల్లించింది. ఆరోగ్యశ్రీ పథకానికి గత ప్రభుత్వం రూ.1600 కోట్లు బకాయిలు పెట్టగా, రూ.700 కోట్లను విడుదల చేసి సేవలను పునరుద్దరించింది. పింఛన్లను ఒకే విడతలో భారీగా పెంచింది. రేషన్‌డిపోల ద్వారా బియ్యమే కాకుండా కందిపప్పు, పంచదార, గోధుమలను కూడా పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, నాణ్యమైన మద్యం అందించేందుకు అక్టోబరు నుంచి నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు మెగా డిఎస్‌సిని నిర్వహిస్తోంది. విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేసింది. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రోజుకు 20 గంటలకు పైగా కష్టపడే సిఎం ఉండటం మన అదృష్టం. మేం యువకులమే అయినప్పటికీ ఆయనలా కష్టపడలేక పోతున్నాం....అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మంత్రి కొనియాడారు. గజపతినగరం మండలం కెంగువ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి కొండపల్లి శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. గోడలకు స్టిక్కర్లను అంటిం చారు. ఈ వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని, పాఠశాల భవనాన్ని, ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

కెంగువ గ్రామానికి వరాలు

కెంగువ గ్రామానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వరాలు కురిపించారు. గ్రామంలోని సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామసభ నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుమారు రూ.80లక్షలతో నూతన పాఠశాల భవన నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. శ్మశానానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని, కాలువలను నిర్మిస్తామని చెప్పారు. ఏడాదిలో ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేసి, త్రాగునీటి సమస్య నివారిస్తామని చెప్పారు. ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసి ముందుకు నడిపిస్తామని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, అయినప్పటికీ ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తామని మంత్రి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేష్, ఎంపిడిఓ కిషోర్‌కుమార్, తహసిల్దార్ రత్నకుమార్, ఎంఈఓ విమల, మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్, కూటమి పార్టీల నాయకులు గోపాలరాజు, రెడ్డి పావని, మర్రాపు సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నేడు మహాకవి గురజాడ 162వ జయంతి

ఉత్సవాలకు ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

విశాలాంధ్ర-విజయనగరం: మహాకవి గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతిని సెప్టెంబరు 21న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గురజాడ వారి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యక్రమంగా నగరంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాల మేరకు మహాకవికి ఘన నివాళి అర్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. గురజాడ వారి స్వగృహాన్నివిద్యుద్దీపాలతో అలంకరించడంతోపాటు, పూలతో మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు అలంకరించారు. శనివారం ఉదయం 9 గంటలకు గురజాడ వారి స్వగృహంలో వారి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలనతో జయంతి కార్యక్రమాలు మొదలవుతాయి. అనంతరం గురజాడ కూడలి వద్ద వారి విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం వుంటుంది. ఉదయం 10 గంటల నుంచి కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జయంతి ఉత్సవ సభా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురజాడ వారి రచనలపై పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో పాటు ప్రముఖుల సందేశాలు, గురజాడ వారి రచనలపై అధ్యయనం చేసిన రచయితలు, కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శించిన పలువురు కళాకారులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల చేతుల మీదుగా సత్కరించనున్నారు. ఈ ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులేనని గురజాడ అభిమానులు, సాహితీ అభిమానులంతా యీ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోరారు. రాష్ట్ర మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యురాలు అదితి గజపతిరాజు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, నగర మేయర్ యీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

ఉద్దవోలులో ఎమ్మెల్యే బేబినాయనచే

'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-తెర్లాం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత 100రోజులలో తాము చేసిన మంచి పనులు, సంక్షేమ పథకాలను గురించి ఇంటింటికీ వెళ్లి వివరించేందుకు ప్రారంభించిన కార్యక్రమం ఇది మంచి ప్రభుత్వం తెర్లాం మండలం "ఉద్దవోలు"గ్రామంతో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. మొదటగా గ్రామసభతో ప్రారంభించి, తమ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను, పథకాలను గురించి గ్రామ ప్రజలకు వివరించారు.. అనంతరం, సంబంధిత స్టిక్కర్లను ప్రతి గడపకు అతికించి, కరపత్రాలను ఆ కుటుంబసభ్యులకు అందించారు. ప్రభుత్వం తెలియజేసిన అంశాలు: నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీలో పోస్టుల భర్తీకి పచ్చజెండా, పింఛను సొమ్ము రూ1,000 పెంపు, ప్రతినెలా ఒకటో తరీఖున ఉద్యోగులకు జీతాలు, అన్నదాతలకు రూ1,674.47 కోట్లు, స్థానిక సంస్థల కు రూ1452 కోట్లు అందజేత, పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లలో భోజనం, భూహక్కు చట్టం రద్దు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, తెర్లాం టీడీపీ మండల అధ్యక్షులు నర్సుపల్లి వెంకట్ నాయుడు , ఎంపీపీ మరియు మాజీ జెడ్పిటిసి ప్రతినిధి నర్సుపల్లి వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తేజోవతి , జనసేన పార్టీ తెర్లాం మండల అధ్యక్షులు మరడానా రవి , టీడీపీ సీనియర్ నాయకులు రెడ్డి శంకర్రావు , మర్రాపు శంకర్రావు , కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా బొబ్బిలిపురపాలక సంఘ పరిధిలో ఈనెల తే. 20 నుండి 26 వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించవలసిందిగా తెలియజేసి యున్నందున శుక్రవారం పాత బొబ్బిలి సంఘ వీధి సచివాలయాలలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో పెంచిన వెయ్యి రూపాయల పెంచి ఇచ్చిన హామీల్లో నాలుగు హామీలు అమలు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వార్డు ఇన్చార్జిలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

60 ఏళ్లు దాటిన పింఛన్ రాలేదు ...

విశాలాంధ్ర-రామభద్రపురం : తమకు 60 సంవత్సరాల వయసు దాటిన సామాజిక పింఛను రాలేదని ముచ్చర్ల వలస గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు మండల ప్రత్యేక అధికారి గోవింద రావుకు శనివారం జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమం సందర్భంగావినతిపత్రం సమర్పించాడు. ప్రత్యేక అధికారి గోవిందరావు వెంటనే స్పందిస్తూ మీ సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని ఆయనకు భరోసా ఇచ్చారు. అలాగే ప్రాథమి కోన్నత పాఠశాలను సందర్శించారు. అలాగే అంగన్వాడీలను సందర్శిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమ మని పలువురు అధికారులు, ముచ్చర్లవలస సర్పంచ్ శంకర్రావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కు మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంచాలని కోరారు రైతు భరోసా కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావర నాన్ని సమతుల్యత లో ముంచేందుకు దోహదపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తాతారావు తదితరులు పాల్గొన్నారు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆటోలు పట్టివేత

విశాలాంధ్ర-నెల్లిమర్ల : పట్టణ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఆటోలను రెవెన్యూ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. స్థానిక చంపా వతి నది నుంచి ఇసుక తరలిస్తున్న వీటిని మిమ్స్ ఆస్పత్రి సమీపంలో వీఆర్వోలు పట్టుకుని, తహసీల్దార్ సుదర్శనరావుకు అప్ప గించారు. ఆయన ఒక్కో ఆటోకు రూ రెండు వేల చొప్పున జరిమానా విధించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపట్టినా, రవాణా చేసినా చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

విజనరీ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు

100 రోజుల కూటమీ పాలన చరిత్రాత్మకం: ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ రాజాం మండలం వి.ఆర్. అగ్రహారంలో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజుల్లో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యడమే కాకుండా రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజానీకం సంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజాం నియోజక వర్గంలో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ కు పదిలక్షలు మంజూరు చేయ్యడమే కాకుండా తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 3000 ఎకరాలకు నీరందించామన్నారు. 100 రోజుల్లోనే ఆరుకోట్లు రూపాయలు రాజాం రోడ్లకు నిధులు తెచ్చామన్నారు. 22కోట్ల రూపాయలు ఎన్ ఆర్ జి ఎస్ వర్క్ లు ప్రతీ గ్రామంలో 15 నుండి 30 లక్షల రూపాయలతో రోడ్లు కాలువలు నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో ఎన్నో అవకతవకలకు పాల్పడిందన్నారు. ఖర్చుపెట్టిన డబ్బుకు లెక్కలు చూపలేదు. కేంద్రమిచ్చిన నిధులను దారి మళ్లించిందన్నారు. ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి తీసుకొచ్చింది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో పింఛను వెయ్యి మాత్రమే పెంచింది. కానీ మనం ఒకేసారి వెయ్యి పెంచి ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కూడా ఇచ్చామని అన్నారు.చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణ ఆంధ్రప్రదేశ్ 2047కి విజన్ సిద్ధం చేస్తున్నామని, అనంతరం 100 రోజుల సంక్షేమం పై "ఇది మంచి ప్రభుత్వం" పోస్టర్ ను ఆవిష్కరించారు. గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి 100 రోజుల్లో చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేసి గోడలకు స్టిక్కర్లు అంటించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుమలవెంకట మన్మథరావు,గురవాన నారాయణ రావు,వంగా వెంకటరావు,దుప్పల పూడి శ్రీను,రఘుమండల గణపతి,టంకాల కన్నం నాయుడు,హరి,మరిపి జగన్ మోహన్,చింతా చంద్రి నాయుడు,శ్రీరాములు,రమణ,పొట్నూరు లక్ష్మణ తదితర నాయకులు కార్యకర్తలు, జనసేన,బిజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు చలపతి విద్యార్థులు సహాయం

విశాలాంధ్ర-విజయనగరం: ఇటీవల రాష్ట్రంలో వర్షాలు వరదలు కారణంగా నిరాశ్రయులైన వరద భాదితులకు విజయనగరంలో చలపతి పాఠశాల విద్యా ర్థులు తమవంతు సహాకారం అందించారు. విద్యార్థుల తరపున చలపతి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విజయనగరం అసెంబ్లీ ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీగజపతి కి 50వేలు అందజేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం ఎల్ కృష్ణమూర్తి, ఎం.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బి. సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి గోపాలకృష్ణ, అకాడమిక్ డీన్ వి. సందీప్ ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్స్ కె.జ్యోతి సౌజన్య, భారతి, అనూష పాల్గొన్నారు.

సీతం కళాశాలలోఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలో శుక్రవారం మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులను ప్రారంభించి వాటి వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూజీవీ ప్రిన్సిపాల్, అకడమిక్స్ అండ్ ఆడిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వర రావు విచ్చేసారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు విధ్యార్థుల మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, అకౌంటింగ్ మరియు మానవ వనరులు వంటి ప్రధాన వ్యాపార రంగాలపై సమగ్ర అవగాహన పొందవచ్చునన్నారు. వ్యాపార సమస్యలను విశ్లేషించడానికి, డేటాను అర్థం చేసుకోవడానికి మరియు పరిమాణాత్మక, గుణాత్మక పద్ధతులను ఉపయోగించి సమాచార నిర్ణయాలు తీసుకునే విద్యార్థులకు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈ కోర్సులు ఉపయోగపడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల ద్వారా విద్యార్థులకు వ్యాపారానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ప్రాజెక్టులను నిర్వహించడం వివిధ వ్యాపార సందర్భాలలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను కోర్సు ద్వారా సీతం కళాసాల లో నేర్చు కోవచ్చున్నారు. ప్రిన్సిపాల్ డా. ద్వివేదుల రామమూర్తి మాట్లాడుతూ ఎంబీఏ, ఎంసీఏ అనంతరం విద్యార్థులకు లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్, సప్లై చైన్ కోఆర్డినేషన్, ప్రపంచ వ్యాపార కార్యకలాపాల నిర్వహణ, ఎగుమతి/దిగుమతి కార్యకలాపాలు లేదా అంతర్జాతీయ మార్కెటింగ్ లలో ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మెనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డా. యస్ వరూధి నీ, హెచ్.ఓ.డీ డా? రాధ, ఎంబీఏ, ఎంసీఏ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం వేములపల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ పాఠశాల ను మండల విద్యాశాఖ అధికారి నర్సింగరావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను వారికి అందుతున్న వసుపాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాలుగు ఐదవ తరగతి విద్యార్థులను తో మాట్లాడుతూ గణిత విభాగంలో విద్యార్థులకు మెలకువలను తెలియజేస్తూ ఇష్టంతో కూడిన విద్యను ఏ విధంగా నేర్చుకోవాలి అనే అంశంపై తరగతి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నష్టాల్లో బంతిపూలు సాగు రైతులు

విశాలాంధ్ర-రామభద్రపురం : మండలంలోని బంతిపూలు సాగు చేసే రైతులు కష్టాలు అన్ని ఇన్ని కావు. ఈ ఏడాది దాదాపుగా 150 మంది వరకు రైతులు బంతి సాగు చేస్తున్నారు. ఆమధ్య అల్పపీడం ప్రభావంతో వర్షాలు అధికంగా కురవడం వలన బంతి చేనులో నీరు నిల్వ ఉండడం వలన మొక్కలు చనిపోయిపంట దిగుబడి ఆశ జనకంగా రాలేదని రైతులు మామిడి రామకృష్ణ, పొందూరు సన్నమ్మ లు మండల కేంద్రంలో వారి యొక్క గోడును శుక్రవారం 25 సెంట్లు విస్తీర్ణంలో 300 మొక్కలు నాటితే 150 మొక్కలు చనిపోయాయని అన్నారు. కనీసం 8 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగిందని అందులో నగం కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బంతిపూలు కొనేవారు లేక మార్కెట్లో ఎంతో కొంత ధరకి ఇచ్చేవలసి వస్తుందని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతు కష్టాలు పట్టించుకోవడంలేదని అన్నారు. రోజంతా కష్టపడి పని చేసిన కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదని అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.

మంచినీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మంచినీటి సమస్య అధికంగా ఉందని ఈ సమస్య పరిష్కరించి మమ్మల్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు అధికారులకు విన్నవించారు. శుక్రవారం గ్రామంలో సర్పంచ్ బండ కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ స్పందించి మాట్లాడుతూ తక్షణమే తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి పాఠశాల పని విధానం బాగుందని సంతృప్తి చెందారు. మరింత విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఎంపిడిఓ కే రూపేష్ గ్రామంలో వీధులన్నీ తిరిగి వీధి కాలువలు పరిశీలించారు. వ్యర్థ నీరు నిలవ లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం చేయాలని కార్యదర్శి కి సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ కూర్మారావు, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

చెత్త పేరుకుపోకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలి

ప్రత్యేక అధికారి జోసెఫ్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: గ్రామాల్లో చెత్త పేరుకు పోకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జోసఫ్ అన్నారు శుక్రవారం మండలంలోని పెదమానాపురం గ్రామపంచాయతీ లో ఉన్న చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు తో మాట్లాడుతూ చెత్త నిలవలను ఎప్పటికప్పుడు నిల్వల కేంద్రాలకు తరలించాలని సూచించారు. రైనింగ్ సీజన్ దృశ్య ప్రత్యేక చర్యలు చేపట్టాలని లేకపోతే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రౌతు రాజేశ్వరి, ఈవోపీఆర్డి వాణిశ్రీ, సర్పంచ్ గోటివాడ దాసు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెడి వలసలో మొక్కలు నాటిన సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర-జామి: మండలంలోని జెడివలస గ్రామంలో వివిధ రకాల మొక్కలను సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది కార్యదర్శి శివ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం నాటారు. గ్రామంలోని పలు ప్రాంతాలలో ఈమొక్కలను నాటారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిటికిరెడ్డి రామునాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ నేత గొర్లె ఎర్నాయుడు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. వారిచేత మొక్కలను నాటించారు.

పెదవేమలిలోగ్రామ సందర్శన

విశాలాంధ్ర-గంట్యాడ: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గ్రామ సందర్శన కార్యక్రమం అని శుక్రవారం పెదవేమలిలో జరిగిన కార్యక్రమంలో జేసీ సేతు మాధవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అన్ని వీధులను పర్యటించారు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ చేతుల మీదుగా మొక్కలు నాటా రు అనంతరం జరిగిన

సమావేశంలో జేసీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారము అవసరమన్నారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని అరుణ శ్రీ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాపునాయుడు ఎంపీటీసీ భవాని తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఎంపీడీవో భవాని వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పెన్నులు పంపిణీ

ప్రధాని జన్మదిన సందర్భంగా సేవాకార్యక్రమాలు

విశాలాంధ్ర-విజయనగరం: దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా. విజయనగరం పట్టణంలో బిజెపి నాయకులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విజయనగరం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కేఎస్ బాబు ఆధ్వర్యంలో పేర్ల రామ్మూర్తి శెట్టి చెవిటి మూగ పాఠశాల విద్యార్థులకు పండ్లు పెన్నులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తీగల హరినాథ్, గుంటుబోయిన కూర్మారావు యాదవ్ పసుపులేటి గిరిబాబు బోర జగ్గారావు, నానాజీ గీతారెడ్డి ,అబ్దుల్ ఆదిల్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొనే ఉన్నారు.

ఎంవిజీఆర్ (ఎన్ఎస్ఎస్)

యూనిట్ ద్వారా స్వచ్ఛత హి సేవా కార్యక్రమ

విశాలాంధ్ర-డెంకాడ: భారత ప్రభుత్వంలోని యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు, స్వభ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత పేరుతో 17 సెప్టెంబర్ నుండి 1 అక్టోబర్ 2024 వరకు ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ స్వచ్ఛతా హి సేవా (ఎస్.హెచ్.ఎస్) ప్రచారాన్ని నిర్వహిస్తుంది. శుక్రవారం ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కళాశాల ఆవరణలో మరియు చుట్టుపక్కల గ్రామాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. చింతలవలస గ్రామంలో స్వచ్ఛంద సేవకులందరూ ర్యాలీ నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించి వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. ఈ ప్రచారాన్ని మరింత విజయవంతం చేసేందుకు ప్రతి వాలంటీర్ తమ తరపున కనీసం 3 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరిస్తానని ప్రమాణం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆర్ డా. ఆర్ రమేష్, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డా. ఎం.అనిల్ ప్రకాష్, ఎన్.ఎస్.ఎస్ పిఓ శ్రీ ఎన్.షణ్ముఖ రావు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శుక్రవారం ఉద్దవోలు గ్రామ సందర్శనం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బేబీ నాయనా మరియు స్పెషల్ ఆఫీసర్ రామారావు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పోషకాహార మహోత్సవాల్లో భాగంగా తనిఖీ నిర్వహించారు అలాగే గర్భిణీ స్త్రీలకు పోస్యాహార పదార్థాలను అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు నర్సిపల్లి వెంకట నాయుడు ఆ గ్రామ అంగన్వాడి సిబ్బంది సూపర్వైజర్ పాల్గొన్నారు.

గ్రామసభలు విజయవంతం చేయాలి

నెల్లిమర్ల ఎంపీడీఓ గిరిబాల

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలవ్యాప్తంగా ఈ నెల 27న నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ జి గిరిబాల పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించే 2024-25 యాక్షన్ ప్లాన్ తయారీ కోసం ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు సభలు నిర్వహిస్తామన్నారు. ప్రజలంతా ఆయా గ్రామాల్లో నిర్వహించే సభల్లో పాల్గొని, అభివృద్ధి కోసం తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. మండలస్థాయిలో సేకరించిన అభిప్రాయాలను జిల్లాస్థాయికి పంపిస్తామన్నారు. అలాగే ఇదే విషయమై 28, 29 తేదీల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వమ్ పోటీలు నిర్వహిస్తామని ఎంపీడీఓ చెప్పారు.

ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో

సీఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం నుంచి శుక్రవారం అందిన విరాళాలను (రూ2,50,000) ఎమ్మెల్యే బేబీ నాయన కి తెర్లాం పర్యటనలో టిడిపి మండల నాయకులు అందజేశారు. తెర్లాం గ్రామ పంచాయితీ తరుపున, తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకట నాయుడు, ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేశ్వరరావు, వైస్-సర్పంచ్ మాత్రాపు శంకర్రావు, సర్పంచ్ బోనెల రూప, ఎంపీటీసీ గొండెల అనంత, టీడీపీ నాయకులు, పెద్దలు కలిసి తమవంతుగా రూ1,00,000 తెర్లాం మండలం రైస్ మిల్లర్లు తమవంతుగా రూ1,00,000 కొరటాం పంచాయితీ టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ బంకురు తిరుపతిరావు తమవంతుగా రూ10,000/- పల్లా జగ్గారావు మేషారు తమవంతుగా రూ5,000 వి.చిన్నయ్యపేట పంచాయితీ టీడీపీ నాయకులు ఏ.పరశురాం, వి .పకీరు, ఏ. రాములు, వి.రామారావు, ఏ.మురళి కలిసి తమవంతుగా రూ10,000, పాములవలస టీడీపీ నాయకులు అమరాపు సురేష్ తమవంతుగా రూ10,000 పూనువలస పంచాయితీ టీడీపీ నాయకులు ఎలిసా శివాజీ తమవంతుగా రూ5,000 లింగాపురం మాజీ సర్పంచ్ బూరాడ భాస్కరరావు తమవంతుగా రూ5,000లను "విజయవాడ వరద బాధితుల సహాయార్థం" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనసన్మానం



విశాలాంధ్ర-వంగర : గురువులకే గురువు, ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్. జయకృష్ణ కి వంగర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘన సన్మానం చారు. శుక్రవారం నాడు వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఈయన్ని ఆ (వంగర)పాఠశాల హెచ్ ఎంమం.రమణమ్మ ఆధ్వర్యం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది దుశ్శాలువాలతో ఎంతోఘనంగా సత్కరించారు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన జయకృష్ణ ఇంగ్లీష్ పట్ల మక్కువతో ఏపి ఎస్ఈటీ అంతేకాక పీజీ సీఈటి ఈ (ఎఫ్లో) సెల్ఫ్ రై చేసి స్టేట్ రిసోర్స్ పర్సన్ గా రాష్ట్రంలో వున్న ఇంగ్లీష్ టీచర్స్ కి వివిధ రకాల శిక్షణలు (ట్రైనింగ్)లు ఇస్తూ రాష్ట్రంలో మంచి ఉపాధ్యాయుడిగా పేరుతెచ్చుకు న్నారు. 2022-2023 లో, ఈయన గైడెన్స్ లో వారధి ఫౌండేషన్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ పొందటమే కాకుండా రూ. 30,000 యలు, అంతేకాక 36వేలు క్యాష్ అవార్డు అందుకున్నారు. ఈయన 8వ తరగతి ఇంగ్లీష్ పాఠ్య పుస్తక రచయితగా లిప్ ఇంగ్లీష్ టీచర్స్ హ్యాండ్ బుక్ రచయితగా, లిప్ స్టేట్ అబ్జర్వ్ ర్‌గా కూడాపనిచేశారు. పాఠశాలలో పిల్లలకు ఇంగ్లీష్ లో మెలుకువలు నేర్పిస్తూ వివిధ రకాలపోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తుంటారని హెచ్ఎం యం.రమణమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు ఈయన్ని వేధించి ఆయన్ని కొనియాడారు. ఈ అవార్డు గ్రహీతతో తమ వంగర జెడ్పీ హెచ్ ఎస్ స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చాయని ఆనందంవ్యక్తం చేశారు.

సంక్షోభంలోనూ...సంక్షేమం

మంచి ప్రభుత్వంగా ప్రజా స్పౌదన

కమీషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించి, సుపరిపాలన అందిస్తూ మంచి ప్రభుత్వంగా ప్రజలకు సేవలు అందిస్తుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కొనియాడారు. రాష్ట్రంలో పాలనాపగ్గాలు చేపట్టిన ప్రభుత్వం 100 రోజులుగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం పట్టణంలో ని ఒకటవ డివిజన్ సాకేటి వీధిలో సమావేశాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అని తెలియచెప్పే కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి తొలి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత కొనియాడబడుతుందని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం విశేషం అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలు ప్రతినెలా ఒకటో తేదీన అందిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి 4,408 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం దేశంలోనే సంక్షేమ చరిత్రగా నిలుస్తుందని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. 1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను ఆదుకున్నారని అన్నారు. స్థానిక సంస్థలకు 1,452 కోట్ల రూపాయలు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల కోసం 175 అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించి 5 రూపాయలకే రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారని చెప్పారు. విజయనగరంలో రెండు చోట్ల అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించడం జరిగిందని గోషా ఆసుపత్రిలో కూడా త్వరలో మరో అన్నా క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన ప్రభుత్వం ఇదని అన్నారు. ఈ మధ్యనే విజయవాడ నగరంలో వరదలలో విలవిలలాడుతున్న ప్రజానీకానికి ఎంతో శ్రమకోర్చి నిద్రాహారాలు మాని ఓ తండ్రిలా చంద్రబాబు నాయుడు కాపాడారని అన్నారు. తాము కూడా 150 మంది సిబ్బందితో విజయవాడ వెళ్లి పారిశుధ్య ప్రత్యేక పని చర్యలను చేపట్టామన్నారు. ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు అవసరాలు కనుగుణంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు నమ్మకం కలిగిందని అన్నారు. ఈ సమావేశంలో టిపిఆర్ఓ సింహాచలం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల్లో అద్భుతమైన పాలన చంద్రబాబుకే సొంతం

మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు

విశాలాంధ్ర-జామి: సంక్షేభంలో కూరుకు పోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అధికారం చేపట్టిన వందరోజుల్లో సంక్షేమ భాట పట్టించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుం దని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు అన్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన తన స్వగ్రామమైన మొకాసా కొత్తవలస పంచాయతీలో ఇంటింటికిప్రచారం నిర్వహించారు. గ్రామంలోని టీడీపీ నేతలతో పాటు స్థానిక సచివాలయ సిబ్బంది కలిసి ప్రతీ ఇంటికి వెళ్ళి వందరోజులలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్నకాలంలో అభివృద్ధికి అడ్రాస్‌గా ఆంధ్ర ప్రదేశ్‌ను తయారు చేస్తారని అందుకు ప్రజల మద్దతు ఇవ్వాలని కోరారు. ఇంటింటికీ కర పత్రాలను పంపిణీ చేసి, ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇళ్ళకు అంటించారు.

సింగవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ..

విశాలాంధ్ర-డెంకాడ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా నిన్న విజయవాడలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని సింగవరంలో శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలుకు పథకాలపై అవగాహనా కలిపిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడు పేదల వైపే ఉంటుందని పేదలకు అందించవలసిన సంక్షేమ పథకాలలో భాగంగా కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి పథకం నిరుద్యోగ యువతకు అండగా మెగా డిఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడం పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4వేలు ఇవ్వడం ప్రతి నెల ఒకటో తారీకునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, దాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపులు స్థానిక సంస్థలకు 1452 రోడ్లు కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసారని, ప్రతి పేదవారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రూపాయలతో ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించడం ఇలా 100 రోజుల్లో (ఇది మంచి ప్రభుత్వం)గా ప్రజల తరపున నిలబడిందని అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జమదగ్ని తాసిల్దార్ పద్మావతి ఎంపీడీవో డిడి స్వరూపారని తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ కది చంద్రశేఖర రావు జనసేన పార్టీ నాయకులు కంది సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు టీడీపీ విజయనగరం పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వంపై ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-మెంటాడ: మండల పరిధిలోని మెంటాడ పెదమేడపల్లి పిట్టాడ కూనేరు ఇప్పలవలస ఇద్దనవలస అమరాయవలస వానిజ పలు గ్రామాల్లో గ్రామ మండల స్థాయి కూటమి ప్రభుత్వంనాయకులు కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని గురించి వివరించారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి రెడ్డి ఇంద్రిరా మేడిపల్లి యం.పి.టి.సి రెడ్డి ఎర్రి నాయుడు తాడ్డి తిరుపతి రెడ్డి రాజు గోపాల్ సర్పంచ్ రమేష్ నాయుడు యాసరపు రామునాయుడు తాడ్డి గోవిందు మణిపూరి రామచంద్రుడు శరకాన రామునాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు..

మాజీ మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సభ్యురాలు పడాల అరుణ

విశాలాంధ్ర-గజపతినగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు సుపరిపాలన అందించినందుకు గాను శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సభ్యురాలు పడాల అరుణ శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .అనంతరం ఆమె మాట్లాడుతూ మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం అన్నారు పెన్షన్లు 4000 మెగా డీఎస్సీ విజయవాడ వరదలతో చాలా తక్కువ సమయంలో ప్రభుత్వం ప్రజలను కాపాడిందని భారత దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలు లో ఏకకాలం గ్రామసభలు నిర్వహించి అత్యధిక నిధులు విడుదల చేసిన కూటమి ప్రభుత్వమే అని అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుత ప్రజల ఆస్తుల భద్రతను భరోసా కల్పించిన ఘనత కూటమిదే అని అన్నారు ఈ సమావేశంలో గజపతినగరం జనసేన మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు (జగన్) ఉమ్మడి జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ జనసేన నాయకులు యశ్వంత్ త్రివేది అప్పారావు,జన సైనికులు పాల్గొన్నారు.

కామ్రేడ్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ యొక్క కరపత్రాలను స్థానిక పూల్ బాగ్ జంక్షన్లో విద్వాన్ జూనియర్ కాలేజ్ ఉన్న ఒక ప్రైవేట్ కళాశాలలో ప్రముఖ విద్యాసంస్థల అధినేత మరిపి వేణుగోపాల్ నాయుడు చేతులమీదుగా విడుదల చేశారు . ఈ సందర్భంగా విధ్వాన్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మరిపి వేణు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేసి విద్యార్థుల పట్ల సమాజం పట్ల మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని భగత్ సింగ్ లాంటి యువ స్వాతంత్ర సమరయోధుని తలుచుకోవడం ఎందుకైనా అవసరమని అలాగే విద్యార్థి జేసి చేసే కార్యక్రమానికి నిరంతరం సహకరిస్తామని ఆయన తెలియజేశారు తదుపరి ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి జేసి ఉత్తరాంధ్ర జిల్లా కన్వీనర్ బి సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ భగత్ సింగ్ లాంటి యువవీర స్వతంత్ర సమరయోధులకు భారతరత్న ప్రకటించాలని అలాగే దేశం పట్ల విధేయులుగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ పట్నాయక్ బొబ్బిలి డివిజన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గణేష్ పాల్గొన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురజాడ జయంతి

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడకమైదానంలో క్లబ్ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మరియు శనివారం మహాకవి గురజాడ అప్పారావు జయంతి పురస్కరించుకొని గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ముందుగా మహాకవి గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి క్లబ్ సభ్యులంతా పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నడక మైదానంలో సభ్యులంతా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించి, పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని శుభ్రపరిచారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్సాలువాలుతో సత్కరించారు. ఈసందర్భంగా డిస్ట్రిక్ట్ 102 మాజీ గవర్నర్,క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ. ఎస్. ప్రకాశరావు మాష్టారు మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని,తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరని, వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయని కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించామని, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటామని అందుకే ప్రజలంతా స్వచ్ భారత్ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అనంతరం క్లబ్ సీనియర్ సభ్యులు వంగపండు నాయుడుబాబు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ సభ్యులంతా ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవ సలహాదారులు, ఎలక్ట్ గవర్నర్ ఎ.తిరుపతిరావు, క్లబ్‌కార్యదర్శి బ.వి.ప్రసాదరావు, కోశాధికారి ఆర్. సి. హెచ్. అప్పలనాయుడు, క్లబ్ పెద్దలు పైడయ్య,కోట్ల సత్యనారాయణ, పెనుమత్స అప్పలరాజు, జి. ప్రకాశరావు (ఎస్పై),త్యాడ ప్రసాదరావు (గోపి),రమేష్ పాల్గొన్నారు.

పల్లెల పరిశుభ్రత స్వచ్ఛతహే సేవ లక్ష్యం

టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కలిదిండి పాణి రాజు

విశాలాంధ్ర-డెంకాడ: పల్లెలను శుభ్రత పరిశుభ్రత ఉంచడమే స్వచ్ఛత సేవా కార్యక్రమం లక్ష్యమని విజయనగర పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు అన్నారు శుక్రవారం డెంకాడ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తులసి అధ్యక్షతన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాడి రాజు హాజరై ముందుగా పలుచోట్ల మొక్కలు నాటి స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల అయిన సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి (ఇది మంచి ప్రభుత్వం) కార్యక్రమాన్ని నిర్వహించారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పలు పథకాలను లబ్ధిదారులకు వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తులసి ఎంపీటీసీ కోరాడ కుమారి వార్డు మెంబర్ రాంబాబు జనసేన నాయకులు రొంగలి వెంకట్రావు బోనెల రమణ సత్తిబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకై సైకిల్ యాత్ర

విశాలాంధ్ర-చీపురుపల్లి : చెట్లను కాపాడండి నీటిని కాపాడండి భూమి తల్లిని రక్షించండిలి అంటూ సైకిల్ పై ప్రచార యాత్ర ఓ యువకుడు చేపట్టాడు.. పర్యావరణ పరిరక్షణ నిమిత్తమై చీపురుపల్లి నుండి నేపాల్ కు సైకిల్ పై బయలుదేరిన హరికృష్ణకు చీపురుపల్లి మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. గరివిడి మండలం, కే పాలవలస గ్రామమునకు చెందిన వ్యవసాయ రైతు కుమారుడు డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన కోట్టేడ హరికృష్ణ లిసేవ్ ట్రీ - సేవ్ ఎర్త్‌లి నినాదంతో చీపురుపల్లి గ్రామ దేవత అయిన శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయం దగ్గర నుండి సైకిల్ పై బయలుదేరి సైకిల్ యాత్ర ప్రారంభించాడు. చీపురుపల్లి నుండి నేపాల్ వరకు ప్రచార యాత్ర కొనసాగుతుంది అని హరికృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలో అల జంగి వద్ద ఎంపీపీ ప్రతినిధి మరియు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మరియు వైసీపీ నాయకులు హరికృష్ణ అభినందించి సన్మానించారు.. ప్రచారయాత్రలో నీకు ఏటువంటి అవసరం ఉన్న మాకు ఫోన్ చేయవలసిందిగా ఫోన్ నెంబర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ చెట్లను కాపాడండి నీటిని కాపాడండి భూమి తల్లిని రక్షించండి అన్నారు.. పర్యావరణం పై ప్రజలలో మార్పు తేవడంకోసం భూమి విలువ, చెట్లు విలువ తెలియపరుస్తూ ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తూ సేవ్ ఎర్త్ భూమిని కాపాడండి అని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యాత్ర చేపట్టామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేస్తూ, వేల సంఖ్యలో మొక్కలు ప్రజలు తో నాటే విధంగా తమ యాత్ర కొనసాగుతుందని హరికృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాథ, మెట్టపల్లి మాజీ సర్పంచ్ చందక శ్రీనివాసరావు, ఎంపీటీసీ మీసాల ఈశ్వరావు, రామలింగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ, చింతాడ లక్ష్మణ, మీసాల అప్పలనాయుడు, బవిరి రవి, డి.రాము, ప్రభాత్ కుమార్, బొంతు తిరుపతి, కిషోర్, దబ్బాడ ఆనంద్, వెంకీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాలు

విశాలాంధ్ర-రాజాం: గత కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు విజయ వాడ పరిసర ప్రాంతాలు వరదలకు గురి కావడంతో వరద బాధితులకు సహాయార్థం రాజాం ప్రాంతీయ క్లబ్ పాత్రికేయులు విరాళాలు సేకరించి రూ.25 వేలు స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ కు శుక్రవారం అందజేశారు. తాము సైతం వరద బాధితులకు అండగా నిలవాలన్న సంకల్పంతోనే విరాళాన్ని అందజేసినట్లు పాత్రికేయులు తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు సహాయం చేసిన పాత్రికేయులు కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనువాసరావు వెల్లడించాడు. నెల్లిమర్ల మండలంలోని కొండగుంపాంలో శుక్రవారం స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి గిరిబాలతో కలిసి మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ గ్రామాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శనరావు, ఎంఇఓ సూర్యనారాయణమూర్తి, ఎఓ పూర్ణిమ, సర్పంచి పతివాడ అప్పన్న, కార్యదర్శి కిరణ్ కుమార్, ఎఓ నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ కు అక్కినేని ఫ్యామిలీ ఫాన్స్ రూ.5116 విరాళం

విశాలాంధ్ర-విజయనగరం: నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా, విజయవాడ వరద బాధితుల సహాయార్థం విజయనగరం అక్కినేని ఫ్యామిలీ ఫాన్స్ తమ వంతుగా రూ.5,116 విరాళంగా అందజేశారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు శుక్రవారం అందజేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా అక్కినేని ఫ్యామిలీ ఫాన్స్ ప్రతినిధులు దుర్గాప్రసాద్, శ్రీనివాస్, దారా వెంకట్ ఉన్నారు. వీరిని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ అభినందించారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు వల్లాపురం విద్యార్థులు ఎంపిక



విశాలాంధ్ర-గుర్ల: 34వ రాష్ట్రస్థాయి జూనియర్ త్రో బాల్ పోటీలు కొరకు నెల్లిమర్ల ఫుట్బాల్ గ్రౌండ్ నందు ఎంపికలు జరిగినవి. ఈనెల 21 22 తేదీల్లో విశాఖపట్నం నందు త్రో బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుపబడును, కావున ఈ పోటీలకు గాను వల్లాపురం విద్యార్థులు బాలికలు విభాగంలో పి. షమీల బాలురు విభాగంలో ఎం. తేజ సెలెక్ట్ కాబడినట్లు వల్లాపురం పీడీ ఎం తిరుపతి రావు గారు తెలియజేశారు. వీరిని ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. అప్పారావు గారు, ఇతర ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది.

మహాకవి గురజాడ అప్పారావు162వ జయంతి సందర్భంగా విజయనగరం పట్టణంలోని గురజాడ విగ్రహానికి ప్రత్యేక విద్యుద్దీపాలంకరణ

ఇసుక ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-రామభద్రపురం : ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేశామని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాత రేగ గ్రామానికి చెందిన గొర్లి భాస్కరరావు శుక్రవారం ఉదయం కోట సిర్లం గ్రామము ఏడంపులు గడ్డి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కోట శిర్లం జంక్షన్ వద్ద ట్రాక్టర్ను అదుపులోనికి తీసుకొని పరిశీలించగా డ్రైవర్ వద్ద ఇసుక సంబంధించిన ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ట్రాక్టర్ పై కేసు నమోదు చేసామని అన్నారు. అలాగే అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు జడ్పీటిసి చర్యలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలంలోని లావేరు రోడ్డులో నిత్యం జరుగుతున్న ప్రమాదాల నివారణ పైన చీపురుపల్లి జడ్పీటిసి దృష్టి సారించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జడ్పీటిసి వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని అలజంగి మెట్టపల్లి సంకుపాలెం వరకు యాక్సిడెంట్ జోన్ గా గుర్తించారు. రోడ్డు కి ఇరువైపులా తుప్పలు, పిచ్చి మొక్కలు పూర్తిగా రోడ్డు మీదకు వచ్చి రోడ్డు మలుపుల వద్ద రోడ్డు అసలు కనిపించక యాక్సిడెంట్ లు అవుతున్న పరిస్థితి లో జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు గమనించడంతోపాటు పలు గ్రామాల ప్రజలు కూడా జడ్పీటిసి దృష్టికి సమస్యను తీసుకురావడంతో చర్యలు చేపట్టారు. చర్యల్లో భాగంగా. అదేవిధంగా అలజంగి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతంలో కూడా జేసీబీ ఏర్పాటు చేసి రోడ్డు కి ఇరువైపులా వున్న పొదలు, మొక్కలు తొలగించడం జరిగింది. జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో దగ్గర ఉండి పర్యవేక్షణ చేసారు.ఈసందర్భంగామాట్లాడుతూ చీపురుపల్లి నుంచి సుభద్రపురం రోడ్డు లో అలజంగి నుంచి ముల్లుపేట మధ్యలో, అలాగే మెట్టపల్లి నుంచి సంకుపాలెం వరకు యాక్సిడెంట్ జోన్ మలుపుల వద్ద ప్రమాద సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి అని అన్నారు. స్థానిక యువకులు,నాయకులు మా ద్రుష్టి కి ఈ సమస్యను తీసుకుని వచ్చారు అని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న పరిస్థితి వుంది అని చాలా మంది యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోవడం అలాగే వికలాంగులుగా అవుతున్నారు అని సమస్య తీవ్రత్త దృష్టిలో పెట్టుకొని ఆర్ & బి నిధులు ఇంత తొందరలో మంజూరు అయ్యే అవకాశం లేదు కనుక ప్రజల కోసం, ఈ పని చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్సార్ పార్టీ నాయకులు ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి,జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాథ, మెట్టపల్లి %వఇ% సర్పంచ్ చందక శ్రీనివాసరావు, ఎంపీటీసీ మీసాల ఈశ్వరావు, రామలింగాపురం %వఇ ్రారాజు% అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు,చింతాడ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రవి కుమార్, రాము, ప్రభాత్, సత్యం, వెంకీ, దబ్బాడ ఆనంద్ ,వినోద్ పాల్గొన్నారు.

ఎన్సిసి బి సర్టిఫికెట్కై 27 మంది విద్యార్థులు సెలెక్ట్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఎన్రోల్మెంట్ జరిగింది ఈ కార్యక్రమంలో 27 మంది ఎన్సిసి అభ్యర్థులు %దీ% సర్టిఫికెట్ కోసం ఎన్రోల్మెంట్ అవ్వడం జరిగింది. 13 (ఎ) ఆంధ్రా బెటాలియన్ సమక్షంలో ఈ నిర్వహణ జరిగింది ఈ కార్యక్రమానికి ఎన్సిసి 13%ఖ% బెటాలియన్ మేజర్స్ ముగ్గురు బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన అధ్యాపకులు కేశవర, ఎన్సిసి ఇన్చార్జ్ షేక్ వలి ఖాన్ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయంలో విజినిగిరి విద్యార్థులు

విశాలాంధ్ర-జామి: విజయవాడ వరద బాధితుల సహాయానికి మండలంలోని విజినిగిరి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులుముందుకు వచ్చారు. వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాల మొత్తం రూ.10,890 శుక్రవారం జిల్లా కలెక్టర్కు కలెక్టర్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ. ప్రేమకుమార్, యు టీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరావు, పాఠశాల హెచ్.ఎం. కె.వెంకటరావు, పి.వి.కృష్ణారావు తదితరులు వున్నారు.

రౌడీ షీట్లున్న వారిపై నిఘా పెట్టండి

ప్రజలతో మర్యాదగా మెలగండి
సమీక్షా సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారుల మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - విధి నిర్వహణలో భాగంగా ప్రతీ ఒక్కరూ నీట్ యూనిఫారం ధరించడంతోపాటు, పోలీసు స్టేషనుకు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రజల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా స్పందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. స్టేషనుకు వచ్చే ఫిర్యాదులను రిసెప్షన్ రిజిష్టరులో నమోదు చేయాలని, డయల్ 100 ఫిర్యాదులపై సకాలంలో స్పందించి, సాధ్యమైనంత వేగంగా సంఘటనా స్థలంకు చేరుకొని, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి గస్తీని మరింత ముమ్మరం చేయాలని, ప్రతీ బీటును పర్యవేక్షణ అధికారులు కనీసం మూడుసార్లు తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎటిఎం కేంద్రాల్లో నేరాలు జరగకుండా, నిఘా పెట్టాలని, ప్రతి ఎటిఎం కేంద్రంలో పాయింట్ బుక్కు ఏర్పాటు చేసి, గస్తీ తిరిగే అధికారులు, సిబ్బంది పాయింట్ బుక్కులో సంతకాలు చేయాలన్నారు. రాత్రి పెట్రోలింగు నిర్వహించే సిబ్బంది ఆకస్మికంగా వాహన తనిఖీలు చేయాలని, లాడ్జిలు, రైల్వే స్టేషనులు, బస్టాండులు, ముఖ్య కూడళ్ళలో తనిఖీలు నిర్వహించి, అనుమానస్పద వ్యక్తుల గురించి ఆరా తీయాలని, వారి వేలి ముద్రలను మొబైల్ వేలిముద్రల డివైజ్ తో తనిఖీ చేసి, వారికి నేర చరిత్ర ఉన్నది? లేనిది? తెలుసుకోవాలన్నారు. రాత్రి 11 గంటల తరువాత సహేతుకరమైన కారణం లేకుండా బయట తిరగకుండా చూడాలని, అలా తిరిగే వారిపై కఠినంగా వ్యవహరించాలని, కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తులను వారి ప్రవర్తన, చెడు నడతను బట్టి మూడు క్యాటగిరిలుగా విభజించి, వారిపై నిఘా పెట్టాలన్నారు. దత్తత గ్రామాలను సంబంధిత పోలీసు సిబ్బంది వారంలో ఒక రోజు సందర్శించి, గ్రామంలో పరిస్థితుల గురించి తెలుసుకొని, సంబంధిత స్టేషను అధికారులను తెలపాలన్నారు. మహిళా పోలీసులతో వారంలో ఒకసారి సంబంధిత పోలీసు అధికారి సమావేశం నిర్వహించి, గ్రామంలో పరిస్థితులు గురించి ఆరా తీయాలన్నారు. కోర్టు విధులు నిర్వహించే పోలీసుల సిబ్బందితో తరుచూ సమావేశమై, వారి విధులను పర్యవేక్షించాలన్నారు. స్టేషనుకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులను న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, పరారీలో ఉన్న నిందితులను అరెస్టు చేసి, వారిపై అభియోగ పత్రాలను దాఖలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ముగిసిన లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేసిన, విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ పి. శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్సైలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

విశాలాంధ్ర-బొబ్బిలి : సీతానగరం మండలం, గుచ్చిమి చెందిన కాకి నాగభూషణ్ రావు 10 వేల రూపాయలు,ఆనవరం మరియు వాకాడ టీడీపీ నాయకులు వెంకట్ నాయుడు కలిసి తమవంతుగా లిరూ10 వేల రూపాయలు, తెర్లాం మండలం, నతివాడ గ్రామానికి చెందిన జె.అప్పారావు పదివేల రూపాయలు, బొబ్బిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జాగాన విజయలక్ష్మి, బాడంగి సిడిపిఓ కే రాజ్యలక్ష్మి, లు పదివేల రూపాయలు చొప్పున ఎమ్మెల్యే బేబీ నాయనకి అందజేశారు. మత్స్యకార సహకార సంఘం తరఫున అధ్యక్షులు కంచి వెంకటరావు 27 వేల రూపాయలు, విజయవాడ వరద బాధితుల సహాయార్థం" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) కి నిన్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేసారు.

కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం....

ములగాం గ్రామ కూటమినేతల ప్రశంసలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల ఆకాంక్షలకు,అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు గడే సన్యాసప్పలనాయుడు,గంట్యాడ సత్యనారాయణ,లి అన్నారు. శుక్రవారం ఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమానికి గడే సన్యాసప్పలనాయుడు,గంట్యాడ సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల లిగౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిలి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. అన్నారు. వంద రోజుల్లోనే మంచి కార్యక్రమాలు చేపట్టి లిఇది మంచి ప్రభుత్వంలి అనిపించుకునేటట్లు చంద్రబాబు నాయుడు కృషి చేశారన్నారు. 4 సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత అనిపించుకుంటోంది అని వ్యాఖ్యానించారు. ఈ కూటమి ప్రభుత్వం. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ,స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా లిమెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు అని తెలిపారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం,అంగన్వాడీ,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు.

విశాలాంధ్ర-చీపురుపల్లి : వినాయక శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా శుక్రవారం చీపురుపల్లి పట్టణం కొత్తఅగ్రహారం,కస్పవీధి, చీపురుపల్లి మండలం పుర్రేయవలన గ్రామం, లో కమిటీ సభ్యులు నెలకొల్పిన గణేష్ పెండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి భారీ అన్నదానం నిర్వహించారు... శనివారం గణేష్ మండపాల వద్ద నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమంలో చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం , జడ్పిటిసి ప్రతినిధి విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు లు పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడు ప్రథమ పూజ్యుడు. ప్రమథ గణాలకు అధిపతి. విఘ్నాలను పోగొట్టే విశిష్ట దైవం. ఆయన్ను ఆరాధించేవారికి కొండంత అండ. అందుకే దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారు. పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో గణపయ్యను కొలువుదీర్చి శక్తిమేరకు పత్రం, పుష్పం, ఫలం సమర్పిస్తారు. అలాంటి గజముఖ మహావిద్యాగణపతిగా పూజలందుకుంటున్నాడు. అంతేకాదు ఆలయమండపం చుట్టూ వినాయకుడిని సిద్ధీబుద్ధీ సమేతంగా, సంతాన గణపతిగా, జ్ఞానమూర్తిగా... ఇలా వివిధ రూపాలలో భక్తులకు దర్శనాలు ఇస్తారన్నారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అన్నారు. అన్నదానంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి అనంత , జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడరాజారావు, బాయ్స్ స్కూల్ చైర్మన్ గవిడి సురేష్, శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి డైరెక్టర్ కంది శ్రీరాములు, శిరెలా శ్రీను , ప్రభాత్ కుమార్, మహంతి లక్ష్మణ , జన, వెంకీ, వినోద్, అబ్బాస్, బోనెల నాగేంద్ర, చిన్న, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.